క్లుప్తంగా

గ్రంథాలయ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి

ఒంగోలు టౌన్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రచురించిన క్యాలెండర్, స్టిక్కర్లను మంత్రి ఆదిమూలపు సురేష్ ఆవిష్కరించారు. సోమవారం మంత్రి సురేష్‌ను గ్రంథాలయ సంస్థ చైర్మన్, సిబ్బంది కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదివేలా గ్రంథాలయ సిబ్బంది కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ఆర్‌వీ సుశీల, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి, ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, రాష్ట్ర సంఘం అధ్యక్షురాలు పీవీ సుబ్బారెడ్డి, జిల్లా సంఘం అధ్యక్షుడు డీవీ సుబ్బారెడ్డి, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట తప్పని నేత జగన్‌మోహన్‌రెడ్డి


కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి

కొత్తపట్నం: పాదయాత్రలో చెప్పిన విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్ రూ.3 వేలకు పెంచారని ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పెంచిన పింఛన్లను సోమవారం పంపిణీ చేశారు. మండలంలో 118 మందికి కొత్త పింఛన్ రూ.3 వేల చొప్పున పంపిణీ చేశారు. ఈఓఆర్డీ ఏ.బాలచెన్నయ్య, ఎంపీటీసీ మిట్నసల శాంతరావు, రామలింగం వెంకట్రావు, రుక్మిణమ్మ, ముసలారెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.

యాచకులకు పండ్లు పంపిణీ


యాచకులకు పండ్లు, డ్రైఫ్రూట్స్ అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

ఒంగోలు అర్బన్: నూతన సంవత్సరం సందర్భంగా సూర్యశ్రీ ట్రస్టు కార్యదర్శి షేక్ సర్దార్ బాష ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని పలు ప్రాంతాల్లో యాచకులకు పండ్లు, డ్రైఫ్రూట్స్ పంపిణీ చేసారు. సాయిబాబా దేవాలయం, శివాలయం, చర్చి సెంటర్‌తో పాటు ప్రధాన సెంటర్‌లలో పంపిణీ చేసారు. ట్రస్టు గౌరవసలహాదారుడు మండవ సుబ్బారావు, ఇమ్రాన్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వెంకటేశ్వరస్వామి నామాల ప్రతిష్ఠ


ప్రతిష్ఠలో బుచ్చయ్య, శ్రీనివాసరావు దంపతులు

మద్దిపాడు: మండలంలోని పెదకొత్తపల్లి చెరువు సమీపంలో వెంకటేశ్వరస్వామి నామాలను ఆ గ్రామ మాజీ సర్పంచ్ పోతినేని బుచ్చయ్య, వైఎస్సార్ సీపీ మండల నాయకుడు పోతినేని శ్రీనివాసరావు దంపతులు, కుటుంబ సభ్యులు సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు. ప్రతిష్ఠ అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు.


ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న పిచ్చిరెడ్డి, చెంచిరెడ్డి


ఎంపీ మాగుంటకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న మేయర్ గంగాడ సుజాత


మంత్రి సురేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఒడా చైర్మన్ శింగరాజు మీనాకుమారి

వైభవం.. నూతన సంవత్సర సంబరం

- చీమకుర్తిలో వేడుకలు నిర్వహించిన జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి
- పాల్గొన్న జెడ్పీ సీఈఓ జాలిరెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు
- సంతనూతలపాడు నియోజకవర్గంలో ఘనంగా వేడుకలు


విజయసాయిరెడ్డికి బొకే అందిస్తున్న జేసీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ రాజీవ్


కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత


శిద్దా రాఘవరావు, శిద్దా సుధీర్‌కుమార్ దంపతులను సన్మానిస్తున్న అభిమానులు


సంతపేటలోని మేయర్ నివాసంలో కార్పొరేటర్లతో కలిసి కేక్ కట్ చేస్తున్న మేయర్ గంగాడ సుజాత


చీమకుర్తిలో కేక్ కట్‌చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి, కుటుంబ సభ్యులు


మద్దిపాడులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి


చీమకుర్తిలో కేక్ కట్ చేస్తున్న మారం వెంకారెడ్డి


నాగులుప్పలపాడులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ నలమలపు, ఎంపీడీవో, నాయకులు

చీమకుర్తి: నూతన సంవత్సర వేడుకలను సంతనూతలపాడు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖులతో పాటు ప్రజలంతా ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకుని 2024 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆదివారం రాత్రి నుంచే మొదలైన వేడుకలు సోమవారమంతా కొనసాగాయి. చీమకుర్తిలోని బూచేపల్లి నివాసం వద్ద ఆదివారం అర్ధరాత్రి నుంచే నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయి. జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, వారి కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ఉదయం వారి నివాసం వద్ద కేక్ కట్ చేశారు. జెడ్పీ సీఈఓ జాలిరెడ్డి, జిల్లాలోని పలువురు ఉన్నతాధికారులతో పాటు చీమకుర్తి మున్సిపాలిటీ, రూరల్ మండలంలోని ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి, పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, పలువురు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యూటీఎఫ్, ఏపీటీఎఫ్, ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, టీచర్లు బూచేపల్లి కుటుంబాన్ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వారిచేత డైరీ, క్యాలెండర్లు ఆవిష్కరింపజేశారు. వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ పరిశీలకుడు మారం వెంకారెడ్డి చీమకుర్తిలోని తన నివాసంలో కేక్ కట్ చేశారు. చింతకింది అశోక్, బడే దశరథరామిరెడ్డి, పోకూరి రామకృష్ణారెడ్డి, గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మద్దిపాడు మండలంలో ఘనంగా వేడుకలు...

మద్దిపాడు: మద్దిపాడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి కేక్ కట్ చేశారు. ఉపాధ్యాయులు, రెవెన్యూ ఉద్యోగులు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, ఎంఈఓలు, గ్రామ కార్యదర్శులు, వైద్యశాఖ సిబ్బంది పాల్గొని ఎంపీపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, వైస్ ఎంపీపీ పైడికాటి వెంకట్రావు, పార్టీ నాయకులు గుడ్డపాతల రవి, మజీద్, పిచ్చిరాజు, నందిపాడు సొసైటీ అధ్యక్షుడు పూనాటి చిన్న అప్పారావు, మద్దా లక్ష్మీనారాయణ, దుడ్డు వినోద్, ప్రసన్నాంజనేయరెడ్డి, అశోక్, జయమ్మ, మస్తానమ్మ, హరిబాబు, సింగయ్య, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షుడు బెజవాడరావు, నారా సుబ్బారెడ్డి, బొమ్మల రామాంజనేయులు, నాగమల్లీశ్వరి, ఏకుల ఏడుకొండలు, ఎంపీటీసీ సభ్యులు పల్లకి పద్మకుమారి, బొమ్మల దేవదాసు, పైనం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు మండలంలో కోలాహలంగా...

నాగులుప్పలపాడు: నూతన సంవత్సరం సందర్భంగా మండలంలో ఆలయాలు, చర్చిలు భక్తులతో కిటకిటలాడాయి. ఒమ్మెవరం ఏబీఎం చర్చిలో పాస్టర్ సందేశం అందించి క్రిస్మస్ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఉప్పుగుండూరు వేణుగోపాలస్వామి ఆలయంలో పూజారి దివి శ్రీధర్ ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, ఎంపీడీవో జయమణి, అధికారులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. లిడ్ క్యాప్, శాలివాహన కార్పొరేషన్ల స్టేట్ డైరెక్టర్లు కంచర్ల సుధాకర్, పేరాల చెన్నకేశవులు, సర్పంచ్‌ల సంఘ మండలాధ్యక్షుడు పల్లెర్ల అంజిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు ఎంపీపీకి శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇనగంటి పిచ్చిరెడ్డి, సంతనూతలపాడు మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, రాపర్ల పీఏసీఎస్ అధ్యక్షుడు ఇనగంటి రమణారెడ్డి హైదరాబాదులో మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. జేసీఎస్ జిల్లా కో ఆర్డినేటర్‌గా నూతనంగా నియమితులైన పాలడుగు రాజీవ్ సోమవారం వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ విజయసాయిరెడ్డిని కలిసి తన నియామకంపై కృతజ్ఞతలు తెలిపి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఒంగోలు సబర్బన్: ఒంగోలు నగర మేయర్ నివాసంలో సోమవారం నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంతపేటలోని మేయర్ నివాసంలో తొలుత కార్పొరేటర్లు, అధికారులు, పలువురు నాయకులతో కలిసి కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. మేయర్‌ను నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. ఒడా చైర్మన్ శింగరాజు మీనా కుమారి వెంకట్రావు కూడా కలిసి శుభాకాంక్షలు చెప్పారు. మేయర్ కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్‌ను, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిని కలిసి శుభాకాంక్షలు చెప్పారు.

ఒంగోలు సిటీ: జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయంలో నూతన చైర్మన్ వై.ఎం.ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లతో కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. బ్యాంకు సీఈఓ ఈ.కోటిరెడ్డి, బ్యాంకు డైరెక్టర్లు సయ్యద్ నూర్ అహ్మద్, బి.జయరామిరెడ్డి, ఎం.బాలగురవయ్య, సీనియర్ అధికారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఒంగోలు టౌన్: మెడికల్ కాలేజీలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. ఏడుకొండలు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్ నాయక్ చాంబర్లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి వైద్యులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ఎంఓ డా.తిరుమలరావు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బాలాజీ నాయక్, అసోసియేట్ ప్రొఫెసర్ డా.అచ్చెంనాయుడు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జె.లక్ష్మీకుమారి, డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ ఎం.మంజుల కుమారి, ఆఫ్తాల్మజీ హెచ్ఓడి డాక్టర్ సత్యవతి, ఏఆర్ఎంఓ డాక్టర్ జయశ్రీ, నర్సింగ్ కళాశాల సూపరింటెండెంట్ సంపూర్ణమ్మ, ప్రభుత్వ నర్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మంజూష తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు సిటీ: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా పంచాయతీ అధికారి జీవీ నారాయణరెడ్డిని డివిజనల్ పంచాయతీ అధికారి పద్మ, సిబ్బంది సోమవారం కలిసి శుభాకంక్షలు తెలిపారు. అనంతరం కనిగిరి డివిజనల్ పంచాయతీ అధికారి శోభన్‌బాబు, కొత్తపట్నం ఎంపీడీఓ సుజాత, సిబ్బంది, పొదిలి ఎంపీడీఓ కృష్ణా, సిబ్బంది ఆయన్ను కలిసి బొకె అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఒంగోలు: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మాజీమంత్రి శిద్దా రాఘవరావు, ఆయన కుమారుడు టీటీడీ బోర్డు మెంబర్ శిద్దా సుధీర్‌కుమార్‌లను పలువురు నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత భారీ కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జ్యోతి గ్రానైట్ ఎక్స్‌పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఓఓ ఎం.శివరాం, బ్రిలియంట్ కంప్యూటర్స్ అధినేత న్యామతుల్లా బాషా, బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ అసోసియేషన్, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, బల్లికురవ, గురిజేపల్లి గ్రానైట్ మేనేజర్ ఉప్పుటూరి కృష్ణ, శిద్దా లోహిత్, దర్శి శిద్దా యూత్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రావూరి కాశీరంగ జనార్దన్, కార్యదర్శి జలదంకి కృష్ణారావు, యాపిల్ గ్రానైట్ శిద్దా సూర్యప్రకాశరావు, శిద్దా బాలాజీ, శిద్దా సురేష్, చలువాది హనుమంతరావు, రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్ నాయక్, ఆర్ఎంఓ డాక్టర్ తిరుమల రావు, రంగమన్నార్, బొమ్మిశెట్టి కిరణ్, వాసవీ క్లబ్ సభ్యులు, వాసవీ శివగంగ ట్రస్టు కనమర్లపూడి హరిప్రసాద్, చీమకుర్తి వాసవీ మహిళలు, లయన్స్‌క్లబ్, రోటరీ క్లబ్, జూనియర్ ఛాంబర్ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శ్రీశైలం దేవస్థానం, వల్లూరు దేవస్థానం వేదపండితులు శిద్దా రాఘవరావు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులకు వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు అందించారు.


పీడీసీసీబీలో కేక్ కట్ చేస్తున్న చైర్మన్ ప్రసాద్‌రెడ్డి


న్యూఇయర్ సందర్భంగా జేఎంబి చర్చిలో ప్రత్యేక ప్రార్థన చేస్తున్న పాస్టర్ అగస్టీన్ పాల్గొన్న క్రైస్తవులు




ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కేక్ కట్ చేస్తున్న జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్ నాయక్ తదితరులు


ఒమ్మెవరంలో చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న పాస్టర్ వెంకటేశ్వరరావు

రెగ్యులరైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి


ఆర్‌జేడీని కలిసి అభ్యర్థిస్తున్న ప్రభుత్వ కాంట్రాక్టు లెక్చరర్లు

ఒంగోలు: ప్రభుత్వం చేపట్టిన కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసు రెగ్యులరైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఇంటర్ ఆర్‌జేడీ వీవీ సుబ్బారావు, ఆర్ఐఓ సైమన్ విక్టర్, డీఐఈఓ శ్రీనివాసరావులను ప్రభుత్వ కాంట్రాక్టు లెక్చరర్ల రెగ్యులర్ల సంఘం రాష్ట్ర చైర్మన్ కుమ్మరకుంట సురేష్, కో చైర్మన్ కల్లూరి శ్రీనివాస్, జిల్లా ప్రతినిధులు మాధవరావు, బీవీ కాశీరత్నం, హజరత్తయ్య, బి.వెంకట్రావు, వై.సుదర్శనరావు అభ్యర్థించారు. ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి వినతిని తెలియజేశారు. క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతిపాదనల సమర్పణ ప్రక్రియ సవ్యంగా సాగేలా చూస్తామని భరోసా ఇచ్చారు.

డైరీలు, క్యాలెండర్ల ఆవిష్కరణ


వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఓ


ఆపస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు: వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్‌నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని డీఈఓ వీఎస్ సుబ్బారావు ఆవిష్కరించారు. వైఎస్సార్‌టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మట్టిగుంట మహేశ్వరరావు, పర్వతం రమణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బీసాబత్తిన శ్రీనివాసరావు, ఒంగోలు మండల అధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి, రవిశంకరరెడ్డి పాల్గొన్నారు. ఏపీ టీచర్స్‌గిల్డ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా ఖజానాశాఖ అధికారి జగన్నాథరావు ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు కోడూరి వెంకట్రావు, సీహెచ్ ప్రభాకరరెడ్డి జిల్లా ఆర్థిక కార్యదర్శి కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీని జిల్లా కలెక్టర్ ఏఎస్‌దినేష్‌కుమార్ ఆవిష్కరించారు. ఆపస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సీహెచ్ శ్రావణ్‌కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.మల్లికార్జునరావు, టి.దిలీప్ చక్రవర్తి, జిల్లా బాధ్యులు బీవీఎస్ గుణప్రసాద్, వి.చంద్రశేఖర్, ఎంఎస్ఎస్ ఆంజనేయులు, కేవీ శేషారావు తదితరులు పాల్గొన్నారు. ఏపీటీఎఫ్ నూతన సంవత్సర డైరీ, వాల్ మరియు టేబుల్ క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి వీఎస్ సుబ్బారావు ఆవిష్కరించారు.జిల్లా అధ్యక్షులు కేవీజీ కీర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్‌కుమార్, రాష్ట్రనాయకులు పీవీ సుబ్బారావు పాల్గొన్నారు. జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం డైరీని, క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి వీఎస్ సుబ్బారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు డీఈవోకు, ఉప విద్యాశాఖ అధికారి అనిత రోజ్ రాణి, సహాయ పరీక్షల కమిషనర్ శివకుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సంఘ అధ్యక్షులు, డీసీఈబీ కార్యదర్శి వై.వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి టీఎల్ కాంతారావు, కోశాధికారి జీఎస్ఆర్ సాయి, రాష్ట్ర బాధ్యులు మర్రి శ్రీనివాసరావు, కరిచేటి వెంకట్రావు, వెంకటేశ్వర్లు, రవి, కోటేశ్వరరావు, ఎల్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

– ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి


మాట్లాడుతున్న ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి

కొత్తపట్నం: అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం స్టాండింగ్ కమిటీ సభ్యులతో సహజ వనరుల యాజమాన్య కార్యాచరణ కమిటీ, మౌలిక సదుపాయాల కార్యాచరణ కమిటీ, మానవ వనరుల యాజమాన్య కార్యాచరణ కమిటీలతో అభివృద్ధి పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ, ఆర్‌డబ్ల్యూస్ శాఖ అధికారులు అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆర్‌డబ్ల్యూఎస్ నుంచి రూ.10 కోట్ల పనులు నిలిచిపోయాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఏఈ కృష్ణారెడ్డిని ఆదేశించారు. చెడిపోయిన చేతి పంపులకు వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. రొయ్యల చెరువులకు సంబంధించిన నాన్ జోన్‌లో ఉన్న చెరువులను జోన్ పరిధిలోకి తీసుకురావాలని, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను కలెక్టర్ దగ్గరకు పంపించాలని ఎఫ్‌డీఓను ఆదేశించారు. అల్లూరు ఎంపీటీసీ శాంతారావు మాట్లాడుతూ రొయ్యల హేచరీల్లో నాసిరకం రొయ్య పిల్లలను విక్రయిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తపట్నం ఎంపీటీసీ రామలింగం వెంటావు మాట్లాడుతూ ఆన్‌లైన్ ఉన్న వారికే రైతు భరోసా ఇస్తున్నారని, వెబ్‌ల్యాండ్‌లో ఉన్న ప్రతి ఒక్కరికీ రైతు భరోసా వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఎంపీడీఓ డాక్టర్ పి.సుజాత, ఈఓఆర్డీ ఏ.బాలచెన్నయ్య, నరేంద్రదేవ్, పశువైద్యాధికారిని ఆషా, అనుషా, ఎఫ్‌డీఓ ఆషా, పల్లెపాలెం ఎంపీటీసీ పిన్ని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

Government of India
Ministry of Home Affairs
SASHASTRA SEEMA BAL
OFFICE OF THE COMMANDANT
38th Bn SSB Tawang (A.P) - 790104

No. E-II/PF/CT(GD)/PVK/38th Bn/SSB/Twg/23/27274-78 Dated : 27 Dec'2023

To

UIN-13141846 Constable (GD) Ponnam Vamsi Krishna, S/O Sh. Poonam Adinarayana, Village: Venkateshwara Colony, P.O.: Etha Mukkala, PS: Kothapatnam, Distt. Prakasam, State: Andhra Pradesh (Pin- 523380).

SUB: SHOW CAUSE NOTICE UNDER RULE - 21.

1. Whereas, while posted in 38th Bn SSB Tawang (A.P.) you absented yourself without leave w.e.f. 14/09/2023.

2. Whereas, a letter has been issued vide letter No. E-II /CRC/CT(GD)/B.R.K./38/SSB/Twg/22/21043-48 dated 20/09/2023, No. E-II/PF/CT(GD)/PVK/38/SSB/Twg/2023/22493-96 dated 11/10/23 and No. E-II/PF/ CT(GD)/PVK/38/SSB/Twg/2023/23158-62 dated 21/10/23 at your home/correspondence address with direction to join your duties but you failed to report in 38th Bn SSB Tawang (A.P).

3. Whereas, you are absenting yourself without leave since 03 (three) months without sufficient cause and have not reported to 38th Bn SSB Tawang (A.P) despite reminders.

4. Whereas, the Court of Inquiry under Section -74 of SSB Act was conducted to enquire into the aforesaid absence and the said inquiry declared your said absence as unauthorised.

5. Whereas, Apprehension Roll was issued to concerned Police authority to apprehend you vide letter No. E-I/PF/CT(GD)/PVK/38th Bn/SSB/Twg/23/24683-85 dated 11 Nov,2023 and No. E- I/PF/CT/GD/PVK/38th BN/SSB/Twg/23/25046-48 dated 20 Nov,2023. You have not reported for duty after the said declaration by the Court of Inquiry and also not surrendered or apprehended by the Police as such you are deemed to be a deserter within the ambit of Section - 74 of said act and the said offence is punishable under SSB Act 2007.

6. Whereas, in the facts and circumstances of the case, the undersigned is satisfied that your trial by Force Court for the said offence of desertion under the SSB Act is inexpedient and impracticable, and is of the tentative opinion that your further retention in the service is undesirable.

7. And whereas, a copy of the Court of Inquiry referred to in para-4 above containing statements of witnesses, and nature of allegations are annexed hereto as Annexure -I.

8. In view of the above, you are hereby called upon to submit in writing your explanation and defence in respect of above allegation(s) by 11/01/2024 as to why action to dismiss or remove you tentatively from service for said mis-conduct should not be initiated against you under Rule - 21 of the SSB Rules 2009. In case, you failed to file any reply within the stipulated period, it shall be presumed that you have nothing to put forth in your defence and action to terminate your services as proposed above within the ambit of SSB Rule - 21 shall be initiated against you exparte.

Sd/- 27-12-2023
Commandant 38th Bn SSB Tawang
(Arunachal Pradesh)